

# కూచిపూడిలో డీపీఎస్ విద్యార్థుల ప్రతిభ

ధర్మసాగర్, జనవరి 5: 13వ క్రిష్ణరంగ్ మహోత్సవంలో భాగంగా ఇటర్నేషనల్ మల్టీ లింగ్వల్‌ప్లే డాన్స్, నృత్యం, మూజ్యిక్ పోటీలలో డీపీఎస్ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించినట్టు పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గతనెల ఉత్తర ప్రదేశ్‌లోని మధురలో నిర్వహించిన ఈ పోటీలలో భరత నాట్యం జూనియర్ విభాగంలో సనయ కృతి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. కూచిపూడి జూనియర్ విభాగంలో కె.సమీక్షారెడ్డి, జి.కృతివెన్య ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. కూచిపూడి సూపర్ జూనియర్ విభాగంలో ఎం.జస్మిక తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుమోల్ శివశంకర్, వైఎస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డీపీఎస్ చైర్మన్, ప్రిన్సిపాల్